# విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 21 జులై 2025 8 పేజీలు




## బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సీపీఐ జిల్లా మహాసభ

సీపీఐ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 2వ మహాసభల సందర్భంగా సీపీఐ జెండాను డా॥ చెలికాని స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధుల సభలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్, జాతీయ సమితి సభ్యుడు తాటిపాక మధు, సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, బందారు సావిత్రి, జేసుదాసు, శీలం వెంకటేశ్, దేవ రాజేంద్రప్రసాద్, పెద్దిరెడ్డి రాము, కె.రామకృష్ణ, నిమ్మకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు కేటాయించిన సీలింగ్ భూముల్లో సాగు చేయండి

**విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం:** మండలంలో కేతవరం గ్రామంలో దళిత పేదలకు కేటాయించిన సీలింగ్ భూముల్లో దుక్కిదున్ని సాగు చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బీకేయంయూ జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పేద ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం కేతవరం సీలింగ్ భూములను వారు పరిశీలించి, భూముల్లో ఉన్న జిల్లేడు, తుమ్మ మొక్కలను నరికి భూములను దున్నే విధంగా చదును చేయాలని కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు కోరారు. కేతవరం సీలింగ్ భూములు పట్టాదారులకు దక్కేవరకు సీపీఐ, బీకేఎంయు, పట్టాదారులు పక్షాన ఉంటాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు దళిత పేదల పక్షాన ఉండి పట్టాదారులకు భూములు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జేవి రమణ రాజు, సహాయ కార్యదర్శి సుంకర రాధాకృష్ణ (బాబు), వ్యవసాయ కార్మిక సంఘం జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి గోలిమే బాల యేసు, జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల బాబురావు, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయటం ద్వారా భూమిలేని పేదలకు ప్రభుత్వం కుటుంబానికి యాక్టర్ భూమిని ఇవ్వాలని వారు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి రమేష్, సీలింగ్ భూముల పట్టాదారులు మంచెల్ల ప్రభాకర్‌రావు, పొట్టి అంకాలయ్య, జి రమేష్, కొసనం అబ్బులు, రత్తయ్య, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గౌరవం లేదు.. వేతనమూ లేదు...

## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పట్టించుకోని ప్రభుత్వాలు

- గ్రామ ప్రథమ పౌరుల ఆవేదన....
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు...
- ఎమ్మెల్యేలు సర్పంచుల మధ్య కొరవడిన సమన్వయం...

**విశాలాంధ్ర బ్యూరో ఏలూరు:** ప్రభుత్వం మారడంతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వీరికి అందాల్సిన గౌరవ వేతనాలు సకాలంలో అందడం లేదు. సర్పంచ్‌గా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు గత 30 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. గౌరవ వేతనం కోసం జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గౌరవ వేతనాలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుంది. నిధుల లేమితోఓ జగన్ ప్రభుత్వం వీరికి గౌరవ వేతనం ఇవ్వలేదు. అత్యధిక భాగం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైసీపీ కావడంతో కూటమి ప్రభుత్వం సకాలంలో గౌరవ వేతనాన్ని విడుదల చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రథమ పౌరుల ఆవేదన....**

గ్రామాలలో సర్పంచి ప్రథమ పౌరుడు. గౌరవ వేతనం కేవలం రూ.3వేలు. కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడినట్లుగా ప్రస్తుత సర్పంచుల పరిస్థితి నెలకొంది.గత 30 నెలలుగా గౌరవ వేతనం అందక గ్రామాల్లోని ప్రథమ పౌరులు సర్పంచులు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వంలో తమకు గౌరవం దక్కడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. తమ దగ్గర పనిచేసే ఉద్యోగులకు జీతాలు అందకపోతే సమస్యని పరిష్కరిస్తున్నాం. తనకే వేతనం రాకపోతే ఎవరికి చెప్పుకోవాలని సర్పంచులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పరిపాలన సంబంధిత వ్యవహారాల్లో సర్పంచ్‌లను కీలకమైన వారిగా ప్రకటించింది. గౌరవ వేతనం చెల్లింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయినా చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని పలువురు సర్పంచులు ఆరోపిస్తున్నారు.

**కొరవడిన సమన్వయం...**

రాష్ట్రంలో 90 శాతం మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైసీపీ వారే ఎన్నికయ్యారు. కూటమి ప్రభుత్వాలు సర్పంచ్ గౌరవ వేతన సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుంది. ఎన్నికల ప్రజాస్వామ్య బద్ధంగా జరగకపోవడం ఒక కారణం అయితే, ఈ ఎన్నికలలో ఏకపక్షంగా అత్యధిక మంది వైసీపీ అభ్యర్థులు గెలవడం మరో కారణంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం మారడంతో గ్రామాలలో సర్పంచులు

మిగతా 2 లో ...

## గంజాయి విక్రేతలు అరెస్టు

- మూడున్నర కేజీల గంజాయి
- ఆరు మోటారు సైకిళ్ళు స్వాధీనం

**విశాలాంధ్ర - కడియం :** కడియం మండలం, కడియపులంక స్మశాన వాటిక దగ్గర ఆదివారం మధ్యాహ్నం గంజాయి అమ్ముతున్న ఐదుగురు వ్యక్తులను, ఒక సిఐసిఎల్‌ను అరెస్టు చేసినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. గంజాయి అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో సౌత్ జోన్ డిఎస్పీ ఎస్ భవ్య కిషోర్ ఉత్తర్వుల మేరకు కడియం ఎస్ఐ బిఎన్ డి ప్రసాద్, సిబ్బంది రవి కాంత్, శ్రీను, ప్రసాద్, శ్రీను, సాయి అక్కడికి వెళ్లి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై, గంజాయికి అలవాటు పడి, వారి జల్సా ఖర్చులకు గంజాయి అమ్మడం, దొంగతనాలు చేయడం మొదలు పెట్టారని తెలిపారు. వారి నుండి మూడున్నర కేజీల గంజాయి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనం చేసిన ఆరు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ గంజాయి ని ఏజెన్సీ ప్రాంతం అయిన కెడి పేట గ్రామంలో నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ చిన్న చిన్న పాకెట్‌లుగా చేసి అమ్ముతున్నట్లుగా తెలిపారు

## వేతనమూ లేదు...

(1వ పేజీ తరువాయి)

కార్యాలయకులు రావడం తగ్గించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంబంధిత శాసనసభ్యులు కనుసన్నలలో నడుస్తున్నాయి. ప్రస్తుతం నిధులు మంజూరు అవుతున్నా సర్పంచుల ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. కూటమి అధికారం చేపట్టిన తొలి నాళ్లలో జిల్లాలో పంచాయతీ వారోత్సవాలు జరిగాయి. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమాలలో సర్పంచులు పెద్దగా పాల్గొనలేదు. శాసన సభ్యులందరూ టిడిపికి సంబంధించిన వారు ఎన్నికయ్యారు. అయితే స్థానిక సంస్థలలో మాత్రం వైసీపీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఈ కారణంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం లేదు. తాము ప్రజాప్రతినిధులు అన్న విషయాన్ని చాలామంది మరిచిపోయారు. స్థానిక సంస్థలలో సర్పం చులు, మండల పరిషత్ సమావేశానికి వచ్చి సంతకం చేసి వెళుతున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఏవి ఇవ్వడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆమడ దూరంలో ఉన్నారు.

**తక్షణం నిధులు విడుదల చేయాలి....**

సర్పంచుల గౌరవ వేతనంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో పాటు,పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శికి, ఇప్పటికే వినత పత్రాలు అందజేసినట్లు సర్పంచులు చెబుతున్నారు. అధికారులు క్రమం తప్పకుండా ప్రతినెలా నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. అయితే నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి తక్షణం జోక్యం చేసుకుని గౌరవ వేతనం చెల్లించి సమస్యను పరిష్కరించాలని సర్పంచులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే బాలరాజుకు అభినందనలు

**విశాలాంధ్ర , జీలుగుమిల్లి :** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన ఎమ్మెల్యేల పనితీరు సర్వేలో పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజుకి మూడవ స్థానం వచ్చినందుకు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు అని పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గద్దమణుగు రవికుమార్ తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో చేసిన పనికి గౌరవం తెచ్చిన ఎన్డీఏ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఎమ్మెల్యే చిరి బాల రాజు హార్దిక శుభాకాంక్షలు అన్నారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయని అన్నారు. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలలో 21 గెలిచి దేశంలోనే రికార్డు సృష్టించిన ఘనత జనసేన పార్టీకి చెందుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు. ఇప్పటివరకు సీఎం సహాయనిధి మూడు కోట్ల ఐదు లక్షలు అందించారని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారులు 51 కోట్లతో నిర్మాణం జరుగుతుంది అని అన్నారు. 47 మంచినీటి ట్యాంకులు నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముందు ముందు ఇంకా నియోజకవర్గ అభివృద్ధిపై సంక్షేమంపై మహిళలు, యువకులు రైతులు అన్ని వర్గాల ప్రజల కు ఉపయోగపడే ప్రభుత్వం అని అన్నారు . పోలవరం నియోజకవర్గానికి నరేంద్ర మోదీ , చంద్రబాబునాయుడు, జనసేన రథసారథి పవన్ కళ్యాణ్ పూర్తి దృష్టి పోలవరం నియోజకవర్గంపై సారించాలని పోలవరం ప్రాజెక్టు 2027 కల్లా పూర్తి చేస్తారని అన్నారు. పోలవరం టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని, జీలుగుమిల్లి మండలంలో నేవీ కర్మాగారం పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని, నేషనల్ హైవేస్, గ్రీన్ ఫీల్డ్ హైవే లింకు రోడ్స్ నిర్మించి పోలవరం నియోజకవర్గాన్ని ఒక మెగాసిటీగా ఒక మోడల్ సిటీగా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. దీనికి జనసేన పార్టీ నుంచి పూర్తి మద్దతు ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే బాలరాజుకి ప్రజలందరూ అండగా ఉంటామని తెలియపరుస్తున్నాను.

# యోగాతో మానసిక ప్రశాంతత : శ్రీనివాసవర్మ

**విశాలాంధ్ర -భీమవరం:** యోగా సాధన వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను ఒక దిన చర్యగా చేసుకోవాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరం బైపాస్ రోడ్డులో ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 5వ జిల్లాస్థాయి యోగాసన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 150 మంది పాల్గొన్నగా వారికి 10 కేటగిరిల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారంతా త్వరలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు అర్హత సాధించారని అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రాధిక తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, పబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, కలిదిండి రామకృష్ణ, ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, కే.చంద్రరావు, రామచంద్ర రెడ్డి, సిహెచ్ భవానీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు : సీఎండీ

**విశాలాంధ్ర -ఏలూరు:** విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇమ్మడి స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరిలో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో

వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని సీఎండి తెలిపారు. విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు.స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారిఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్ లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## శాకాంబరీ అలంకరణలో గంగాలమ్మ

**విశాలాంధ్ర -నరసాపురం:** మండలం లోని ఎల్బీచర్ల లో వేంచేసి వున్న గంగాలమ్మ అమ్మ వారికి ఆషాఢ మాసం పురస్కరిం చుకుని ఆదివారం వైభవంగా శాకాంబరీ అలంకారం చేశారు. అమ్మవారికి సారె... చీర కార్యక్రమం ఘనంగా చేశారు. గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద నుంచి భక్తులు మేళతాళాలు, వివిధ నృత్యాలు తో బాణా సంచా కాల్చుతూ ఊరేగింపుగా సారె ..చీర తీసుకువచ్చి అమ్మవారికి సమర్పిం చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శిం చుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# రహదారులకు మరమ్మతులు చేపట్టండి...

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** రహదారిపై చెరువులను తలపిస్తున్న గోతులను పూడ్చాలని బోడిగూడెం, మంగపతి దేవి పేట గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలో బోడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి రహదారిపై గోతులు ఏర్పడడంతో రహదారిపై నడవాలన్న, ద్విచక్ర వాహనాలు, ఆటోలు , పాఠశాలల బస్సులు రాకపోకలు కొనసాగించాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై పడిన గుంతల ఎదురుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉండడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులు బురద నీటిలో ప్రయాణించాల్సిందే, 2021 వ సంవత్సరం లో ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు కూడా అంతుచిక్కని వ్యాధితో మృతి చెందడం జరిగింది. పాఠశాల ఎదురుగా తుక్కు ఎక్కువగా ఉండటం, రోడ్డుపై గోతులు ఏర్పడి నీళ్లు నిలిచిపోవడంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గోతులకు మరమ్మతులు చేసి నూతన రహదారిని నిర్మించాలని బోడిగూడెం, మంగపతి దేవి పేట గ్రామాల ప్రజలు, కోరుతున్నారు.

# రహదారి నిర్మాణం

**విశాలాంధ్ర- ఉంగుటూరు :** ఉంగుటూరు తహసీల్దార్ రహదారిలో కల్వర్టు పనులు జరగడంతో ఈ రహదారిలో వాహనదారులకు బ్రేక్ పడింది. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మరో దారిని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయం పక్క నుంచి మంచినీరు చెరువు గుండా వాహనాలు రాకపోకలకు అనుకూలంగా ఉండేందుకు రోడ్డు వేశారు. గ్రామ సర్పంచి బందారు సింధు మధుబాబు, కార్యదర్శి బొడ్డువెంకట రవిచంద్ర కుమార్ ఈ పనులను పరిశీలించారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు కొంతవరకు తీరాయి.

## చోరీల నివారణకు చర్యలు

విశా లాంధ్ర - కొయ్యల గూడెం : వరుస చోరీలతో ప్రజల ఆందోళన అనే కథనానికి 'రాష్ట్ర వినియోగదారుల ఉపాధ్య క్షుడు ఏఆర్‌కె హనుమం తురావు స్పందించారు. కొయ్యలగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల వద్ద నుండి సెల్ ఫోన్లు దొంగిలి స్తున్నారని విశాలాంధ్ర పత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పం దించి, సంబంధిత పోలవరం డిఎస్పికి, సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఎస్సై కు ఫిర్యాదు చేయడంతో, సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయా ణికుల వద్ద నుంచి సెల్ ఫోన్లు చోరీలు జరగకుండా తమ సిబ్బం దిని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని హనుమంతరావు తెలిపారు.

# అత్తులూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి : బండి

**విశాలాంధ్ర -ఏలూరు:** వార్డు కౌన్సిలర్‌గా శాసన సభ్యులుగా ఏలూరు నగర అభివృద్ధికి విశేష కృషి చేసిన మాజీ శాసనసభ్యులు సీపీఐ నాయకులు అత్తులూరి సర్వేశ్వరరావు ఆశయాలను ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ,ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు.ఆదివారం ఏలూరు వైఎంహెచ్‌ఏ సెంటర్లో అత్తులూరి సర్వేశ్వరరావు స్మారక స్థూపం వద్ద సర్వేశ్వరరావు 43వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు బరగడ పోతురాజు అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ పతాకాన్ని రెడ్డి శ్రీనివాస్ డాంగే ఆవిష్కరించారు.అత్తులూరి స్మారక స్థూపానికి పోతురాజు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు,రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ ఏలూరు నగరంలో ముఠా కార్మిక సంఘాన్ని,బీడీ కార్మికుల సంఘాన్ని,చుట్ల కార్మిక సంఘాన్ని,తివాసి కార్మిక సంఘాన్ని,పొగాకు పని వారల సంఘాన్ని నిర్మాణం చేసి వారి సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన అత్తులూరి ఉద్యమ స్ఫూర్తిని వారు వివరించారు.ఏలూరు జాతీయ రహదారి జూట్ మిల్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి, తమ్మిలేరు రివిట్మెంట్ కు సర్వేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు వీరమాచినేని విమలదేవి కృషి మరువలేనిదని వారు పేర్కొన్నారు. సర్వేశ్వరరావు నిరాడంబర జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఏలూరు నగరంలో ఏఐటియుసిని, సిపిఐని క్రియాశీలకంగా నిర్మాణం చేయాలని డాంగే,వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పొగాకు పని వారల సంఘం అధ్యక్షులు బరగడ పోతురాజు, కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరులో పొగాకు పనివారుల సంఘాన్ని ఏర్పాటు చేసి వారి హక్కులకై పోరాడిన అత్తులూరి జీవితాన్ని పొగాకు పనివారు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. అత్తులూరి వర్ధంతి కార్యక్రమంలో పొగాకు పనివారల సంఘం నాయకులు పసుపులేటి దుర్గారావు,ఉప్పు గంగాధర్ రావు,నెరుసు కృష్ణ,ఆర్య వరపు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

**విశాలాంధ్ర-ఏలూరు:** ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న స్థానిక ఎన్. ఆర్. పేటలో ఉన్న నారాయణ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్, కోశాధికారి ఎం.క్రాంతి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురి చేస్తూ మాకు విద్యార్థుల జీవితాలు ముఖ్యం కాదు మాకు ర్యాంకులే ముఖ్యమంటూ నారాయణ కళాశాల యాజమాన్యం ప్రవర్తిస్తుందని విమర్శించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నా సంబంధిత ఆర్‌ఐఓ స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. తక్షణమే జిల్లా ఆర్‌ఐఓ నారాయణ కళాశాల విద్య సంస్థలపై కఠినమైనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అఖిల్,సిద్దు పాల్గొన్నారు.

## నాణ్యమైన బ్యాగులు అందజేయండి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర ద్వారా అందజేసిన పుస్తకాల బ్యాగులు నాణ్యత లేకపోవడంతో చిరిగిపోతున్నాయి. విద్యార్థులకు ఇచ్చిన బ్యాగులలో పుస్తకాల బరువు ఎక్కువగా ఉండడంతో బ్యాగులు చిరిగిపోతున్నాయి, విద్యార్థులు బ్యాగులు చిరిగిపోవడం వలన పాఠశాలకు పుస్తకాలు తీసుకువెళ్లాలన్నా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక మౌలిక సదుపాయాలతో పాటు, అందచేసే బ్యాగులు నాణ్యతతో అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు.

## గ్రామ దేవతలకు ఆషాడ మాస సారే

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామ దేవతలైన పోలేరమ్మ, పార్వతి దేవీలకు ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు అమ్మవార్లకు ఆషాడ మాస సారేను మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో సమర్పించారు. ఈ సారేలో అమ్మవార్లకు ప్రత్యేకంగా తయారు చేయించిన స్వీట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, రవికె ముక్కలు, గాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు చలివిడి, పానకాలతో పూజలు చేశారు. ఈ యొక్క కార్యక్రమం తో గ్రామమంతా సందడి నెలకొంది.

## నేడు పీజీఆర్ఎస్ : కలెక్టర్

**విశాలాంధ్ర-ఏలూరు:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలనుసోమవారం మండల, డివిజనల్, మున్సిపల్, స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నేటి ఉదయం గం.10నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందని, ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవు తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు

**విశాలాంధ్ర -లింగపాలెం:** కక్షసాధింపు రాజకీయాల వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందదని ఎన్నికల హామీలను నిలబెడితే ప్రజలు స్వాగతిస్తారని అక్రమ అరెస్టులు వల్ల ఉపయోగం లేదని లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగ సందీప్ అన్నారు. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని ధర్మాజీ గూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. కుట్రలు, వేధింపులు మంచి సంస్కృతి కాదని రాజకీయాలు యువతకు మార్గదర్శంగా ఉండాలన్నారు. అధికారపక్షమైన, ప్రతిపక్షమైన సమస్యలను వాస్తవంగా చూడాలని అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. అన్యాయాలపై ప్రశ్నించే వారందరినీ అరెస్టు చేస్తే ఒరిగేది ఏంటని ప్రశ్నించారు. ఏనాయకుడైనా మంచి కోసం పాటుపడాలని చెడును చెడుగానే చూడాలని అన్నారు. ఎప్పుడు లేని పరిస్థితులు ఇప్పుడు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## సుపరిపాలనపై ఇంటింటా గృహ సంపర్క్

**విశాలాంధ్ర-ముదినేపల్లి:** 11 ఏళ్లు మోదీ పాలనపై గృహ సంపర్క్ ఇంటింటా ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో కేంద్రం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు తీరుపై ముదినేపల్లిలో బీజేపీ నాయకులు కరపత్రాలు అందజేస్తూ వివరించారు. బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, మండల అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు వత్తుమిల్లి ప్రసాద్, నాయకులు మీసాల సత్యనారాయణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు

**విశాలాంధ్ర - నరసాపురం:** కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అన్నారు.నరసాపురం పట్టణం 7వ వార్డులో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం లో శాసనమండలి మాజీ చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎం ఏ షరీఫ్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమం లో కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర నాయుడు, భూపతి నరేష్, అధికారి అనంత రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : చెల్లబోయిన

**విశాలాంధ్ర -భీమవరం :** ఆగష్టు 19, 20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం క్లాప్ డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశం భీమవరంలో నిర్వహించారు. చెల్లబోయిన మాట్లాడుతూ 19న తణుకు పట్టణంలో జరుగనున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో సీపీఐ, ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా మహాసభలు సందర్భంగా ఆగస్టు 19న తణుకులో జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభ, 20న జరిగే ప్రతినిధుల సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు, రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తూ సాగిస్తున్న అప్రజాస్వామిక విధానాలుపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు ముఖ్యంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీ అమలు తదితర అంశాలపై చర్చించి మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని చెల్లబోయిన కోరారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు రాజు, సత్యనారాయణ, శివ, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా ఉన్నత శిఖరాలు

**విశాలాంధ్ర-టి నరసాపురం:** విద్యార్థులు ప్రణాళికా బద్దంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ టి నరసింహా స్వామి తెలిపారు. అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల (బాలురు) లో ఐఐటి కి ఎంపికైన పాఠశాల పూర్వ విద్యార్ధి నూనె రమేష్‌కు ప్రిన్సిపాల్ ఎన్ కిషోర్ కుమార్ అధ్యక్షతన ఆదివారం అభినందన సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టివిఎన్ స్వామి మాట్లాడుతూ రమేష్ అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో 2022-2023 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పాస్ అయి వేలు వెన్ను శశిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత ఇ సి బ్రాంచ్ ఆల్ ఇండియా ఓబీసీ కేటగిరీలో 1872వ ర్యాంకు సాధించి ఐఐటీ ధన్ బాద్‌కు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. రమేష్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, లక్ష్మీ, బేబీ, రారాజు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకోండి అయ్యా...

విశాలాంధ్ర, జీలుగుమిల్లి : ఉండడానికి ఇల్లు లేదు, పింఛన్ రాదు, రేషన్ కార్డు లేదు. దీన స్థితిలో ఉన్న బాబు ఆదుకోండి అంటూ జీలుగుమిల్లి రామన్నపాలెం గ్రామానికి చెందిన 70 సంవత్సరాల వయసున్న గారపాటి నారాయణ అనే వృద్ధుడు అధికారులను, నాయకులను వేడుకుంటున్నాడు. 10 సంవత్సరాల క్రితం పూరి గుడిసె కాలిపోవడంతో రేషన్ కార్డు, ఆధార్ కార్డు కాలిపోయాయి. తర్వాత భార్య చనిపోయింది ,పిల్లలు లేరు. కొంతకాలం పశువులను కాసే చోట భోజనం పెట్టేవారు. ప్రస్తుతం పశువులను కాయలేక తాటి యాకుల గూడెంలో ఓ ఇంటి వద్ద ఉంటున్నాను. నాయందు దయ ఉంచి నాకు పింఛను, రేషన్ బియ్యం వచ్చేలా చూడాలని నాయకులను, అధికారులను వేడుకుంటున్నాడు.

## రైలు ఢీ: వ్యక్తి మృతి...

విశాలాంధ్ర -ఏలూరు: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన భీమడోలు రైల్వే స్టేషన్ రైల్వే గేట్ సమీపంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ద్వారకాతిరుమల మండలం సత్తెనగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి అశోక్ ను మృతుడిగా ఏలూరు రైల్వే పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్వే ఎస్ఐ సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిత్రాలు సామాజిక స్పృహకు అద్దం పడతాయి : మంత్రి

విశాలాంధ్ర -భీమవరం: చిత్రాలు, చిత్రకళలు ఆయా దేశాల ప్రాచీన సంస్కృతిని, జీవనంను తెలియజేస్తాయని చిత్రకళలను అందరూ ప్రోత్సహించాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు . భీమవరం ఆర్ట్ సొసైటీ, విజయవాడ ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో కాస్మోపాలిటన్ క్లబ్ లో ఆదివారం భారతీయ కళా దర్శకుడు, స్వయం శిక్షణ పొందిన చిత్రకారుడు రెండుసార్లు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చిత్రకారుడు రాజశేఖరన్ పరమేశ్వరన్ చేత చిత్రము వేసి ప్రదర్శించే కార్యక్రమం, చిత్రకళ ప్రదర్శనను నిర్వహించారు. చిత్రకారుడు రాజశేఖరన్ పరమేశ్వరన్ కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ చిత్రాన్ని పోర్ట్రైట్ డెమో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ చిత్రకారుల కళా నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ ఎనలేనిదని, వారిని గౌరవించడం గర్వకారణమన్నారు. చిత్రకారులు ప్రకృతి అందాలను ప్రదర్శించడమే కాకుండా సామాజిక చైతన్యం తీసుకువచ్చే చిత్రాలను కూడా వేస్తారన్నారు. కొన్ని చిత్రాలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయన్నారు. స్వాతంత్ర పోరాటంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో చిత్రకారుల పాత్ర ప్రముఖమైనదన్నారు. చిత్రకారులు ప్రజలకు చైతన్యాన్ని సామాజిక స్పృహను కలిగిస్తారన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కళాకారుడు రాజ శేఖరన్ పరమేశ్వరన్‌ను పది రోజుల్లో వేయగలిగే తన

చిత్రంను ఒక రోజుల్లో కాన్వాస్ పెయింటింగ్ చేయడం, ఆయనను గౌరవించే అవకాశం తనకు వచ్చినందుకు గర్వపడుతున్నానన్నారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి పద్మరాజు, పెనుమత్స వెంకటరామరాజు, భీమవరం ఆర్ట్ సొసైటీ ప్రతినిధులు కట్టా మహేష్, అల్లూరి సీతారామరాజు తదితరులు రాజశేఖరన్ పరమేశ్వరన్ ను ఘనంగా సత్కరించారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చిత్రమును రాజశేఖరన్ పరమేశ్వరన్ వేస్తుండగా ఎంతోమంది చిత్రకారులు విద్యార్థులు ప్రజలు ఆసక్తిగా గంటలపాటు వేచి చూడడం జరిగింది భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో చిత్రకారులు ఎక్కువ మంది ఉన్నారని ఈచిత్రంలను బట్టి తెలుస్తుందని కేంద్రమంత్రి అన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి పద్మరాజు,పెన్మెత్స వెంకటరామరాజు, ముదునూరి సుబ్బరాజు, కోసూరి వెంకటరాజు తదితరులు ఘనంగా సత్కరించారు. మానవుల బావ ఉద్వేగాలు ఏ విధంగా ఉంటాయి అనేదానిపై బాంబు బాస్కెట్ వీవింగ్ పాటర్న్ ద్వారా శ్రీకాకుళం జిల్లా దుప్పలవలస పాఠశాల ఉపాధ్యాయుడు గొర్లె దుర్గారావు కాన్వాస్ పెయింటింగ్ లను ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా జిన్నూరు గ్రామానికి చెందిన చిత్రకారుడు భూపతి రాజు గోపరాజు తాటాకు మొవ్వతో మహిళ చాటతో బియ్యం చెరగటం ,యువతి కూర్చుని ఉండడం, వెంకటేశ్వర స్వామి వినాయకుని చిత్రాలను ప్రదర్శించారు. జలపాతం చిత్రాలను ఏలూరుకు చెందిన అనుపోజు వరప్రసాద్ ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరుకు చెందిన కే.సతీష్ దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం, దర్శకుడు రాజమౌళి చిత్రాలను పెన్సిల్ డ్రాయింగ్‌తో ప్రదర్శించారు. నరసాపురానకు చెందిన చిత్రకారుడు దివి సత్యన్ తన చిత్రాలను ప్రదర్శించారు. ఏలూరుపాడుకు చెందిన ఉపాధ్యాయుడు కాంతారా పెన్సిల్ డ్రాయింగ్ చిత్రం ప్రదర్శించారు. దొడ్డనపూడి కి చెందిన ఉపాధ్యాయుడు నిమ్మల సాయినాథ్ రామ్ చరణ్ ,పవన్ కళ్యాణ్, వృద్ధ మహిళ , తల్లి బిడ్డ చిత్రాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు ఏ.సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు ఏ.గిరిధర్ కార్యదర్శి మల్లిక్ ,సంయుక్త కార్యదర్శి సుధీర్ ,లోకేష్ సౌజన్య ,చిత్రకారులు ఉదయ శంకర్ , మరలపూడి ఉదయ్ కుమార్, కట్టిబోయిన శ్రీనివాస్, ఆచారి చిత్రకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.7/2024

Between:
Pasumarthi Koteswararao ... Plaintiff
And:
Thatikonda Rathnajirao @ Rat naji & another ...Defendants
To
2ND DEFENDANT
Smt. Vongadharu Ratna Kumari, W/o Chandra Sekhar, Hindu, aged about 63 years, household duties, residing at D.No.5-13-15/5, Powerpet, Eluru, Eluru District – 584001

దావాసమను

పై నెంబరు దావాను వాది గారు తనఖా భాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాదులు పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు దావా సమనులు నిమిత్తం తే 12-08-2025 దీకి వాయిదా అయియున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం 10-30 ని లకు హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించడమగునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.
తే.20-07-2025దీ
అనకాపల్లి
లంక జగన్నాథం
లంక పార్వతీశ్వర్
అడ్వకేట్లు, అనకాపల్లి

## సొసైటీల ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గణపవరం: కూటమి ప్రభుత్వం రైతులకు సొసైటీల ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా చైర్ పర్సన్ కమిటీలు కృషి చేయాలని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్లధర్మరాజు అన్నారు. ఆదివారం గణపవరం మండలం కాశిపాడు కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన కొలనవాడ శ్రీనివాసరాజు, త్రిసభ్య కమిటీ సభ్యులైన కొయ్యల వెంకట సుబ్బారావు, గుడ్ల చిన వీరాజు అభినందన సభ పిప్పర రాజ్ శ్రీ కల్యాణ మండపం నందు జరిగింది. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, ఈ సందర్భంగా ఛైర్మన్ త్రిసభ్య కమిటీ కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఇందుకూరి వెంకట శరామకృష్ణంరాజు జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, ఎన్డిఏ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : గన్ని

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్రంలో సహకార సంఘాల పరిపుష్టికి అనేక రకాల చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఆదివారం గణపవరం మండలం మొయ్యేరు కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా(చైర్ పర్సన్)గా కానుమిల్లి వెంకటేశ్వరరావు (చంటి), త్రిసభ్య కమిటీ సభ్యులైన గుత్తుల వెంకటేశ్వరరావు, గంటి రామకృష్ణ ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టడంతో జరిగిన అభినందన సభకు హాజరై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ సహకార సంఘాల పరిపుష్టికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని. మొదటి దశగా కంప్యూటరీకరణ చేయగా 83 లక్షలు ఉన్న సభ్యులు 24 లక్షలు అయ్యారని మిగిలిన వారంతా క్రియాశీలకంగా లేరని వారందరిని ఆయా సంఘాలలో క్రియాశీల సభ్యులుగా చేసి సహకార సంఘాల పతిష్టతకు కృషి చేయాలని నూతన అధ్యక్షులకు పిలుపునిచ్చారు. నూతన సాంకేతికతను సహకార సంఘాలకు జోడించి జాతీయ బ్యాంకుస్థాయిలో సహకార సంఘాలను అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో అన్ని సహకార బ్యాంకులకు

డిజిటల్ బ్యాంకింగ్ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే డిసిసిబి బ్రాంచలలో మొబైల్ బ్యాంకింగ్ ఏటీఎం కార్డులు తదితర సాంకేతిక అంశాలు జోడయ్యాయని రాబోయే ఆరు నెలల్లో యుపిఐ మరియు నెట్ బ్యాంకింగ్ వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని దీనికి ఆప్కాబ్ ద్వారా ఎన్ పి సి కి తీర్మానం పంపించామని ఒక నెలలో అనుమతులు వస్తాయని అనుమతులు రాగానే యుపిఐ ఆధారిత సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. తదనంతరం సహకార సంఘాలకు ఈ విధానాలను వర్తింప జేయుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, యాళ్ళ సుబ్బారావు, ఇందుకూరి రామకృష్ణ రాజు, కూనసాని నాగేశ్వరావు, కవల కోదండ రాంబాబు ఇంటూరి చంద్రమోహన్, సీఈఓ ఎండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, అక్కుపల్లి గోకవరం గ్రామంలో వేం చేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆలయం, ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎండోమెంట్ చట్టం సెక్షన్ 30/1987 ప్రకారం ప్రచురణ, రిజిస్ట్రేషన్ చేయుట కొరకు ప్రతిపాదించడమైనది. కావున సదరు సంస్థను ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎండోమెంట్స్ చట్ట ప్రకారం ప్రచురణ మరియు రిజిస్ట్రేషన్ చేయుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన తేదికి 10 రోజులలో లిఖిత పూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఏలూరు వారి కార్యాలయం వారికి తెలుపగలరని తెలియచేయడమైనది.

ట్రస్టీ
అక్కుపల్లి గోకవరం
శ్రీలక్ష్మీ గణపతి ఆలయం
తేది.19.07.2025
అక్కుపల్లి గోకవరం

# ఆక్రమణల తొలగింపులోనూ వివక్ష

విశాలాంధ్ర-ఉంగుటూరు: లేనోడికో న్యాయం.... ఉన్నోడికో న్యాయం అన్నరీతిగా పనులు జరగడం మనకి తెలిసిందే. చివరికి కాలవగట్టుపై జరిగే వ్యాపారాల విషయంలోనూ ఇదే జరగడం గమ నార్హం. ఉంగుటూరు వద్ద కాల్వ గట్టు ఆక్రమణాలన్నీ తొలగించారు. ఇంత వరకు బాగానే ఉంది. తరువాత కొంతమంది ఆ కాల్వ గట్టుపై తాత్కాలిక దుకాణాలు పెట్టి, చిరువ్యాపారాలు మొదలు పెట్టారు. అధికారులు దీనిపైదృష్టి పెట్టి తక్షణం తొలగించారు. విచిత్రం ఏమిటంటే అదే గట్టుపై ఓ టింబర్ డిపో యజమాని ఏకంగా చెట్టు దిమ్మలు (కలప) వేసి ఆక్రమిస్తే మాత్రం అధికారులు మిన్నకున్నారు. ఆ డిపో యజమాని జాతీయ రహ దారి పక్కన

కలపవేసి ఆక్రమణ చేశారు. లేనోడు చేస్తే ఆక్రమణ అంటూ తొలగించారు. బడాబాబు చేస్తే మాత్రం చూసి చూడనట్లు ఉంటు న్నారు. ఇదెక్కడి న్యాయం ఆంటూ జనం విమర్శిస్తున్నారు. నారాయణపురం, చేబ్రోలు కాలువ గట్టు ఉన్న అక్కడ చిరు వ్యాపారులను తొలగించలేదు. కేవలం ఉంగుటూరు గ్రామంలోనే చిరు వ్యాపారాలను తొలగించడంపై పలువురు విమర్శిస్తున్నారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వల్లంపట్ల పంచాయతీ, సింగరాయపాలెం గ్రామానికి చెందిన గొర్రె అనంత (30) భర్త శ్రీనివాస్‌తో గొడవపడి రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. తల్లి దిర్శిపాము విజయ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆచూకీ తెలిసిన యెడల 9440796676 ఫోన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## తాగునీటి సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యుకొత్తపల్లి : రెండు రోజులపాటు మండల ంలో పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా అంతరాయం కలుగునని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణ ఆదివారం తెలిపారు. పాతపైపులైనుండి నూతనంగా ఏర్పా టు చేసిన పైప్‌లైన్‌కు మార్పు చేయడం కారణంగా నాగులపల్లి రక్షిత మంచినీటి పథకం ప్రాజెక్ట్ నుండి వాకతిప్ప, కుతుకుడు మిల్లి, కొత్తపల్లి, రవీంద్రపురం, ఉప్పాడవివర్స్‌కాలనీ, సుబ్బంపేట, కొత్త మాయాపట్నం, అమీనాబాద్ గ్రామాల్లో ఉన్న ట్యాంకులకు మంగళవారం, బుధవారం తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని నూతన పైపులైన్‌కి అమరిక జరిగిన తర్వాత యధావిధిగా తాగునీరు అందిస్తారని తెలి పారు. గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## గ్రంథాలయంలో చదవటం మాకిష్టం

విశాలాంధ్ర-కాకినాడ :తూర్పు గోదావరి జిల్లా గ్రంథా లయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్కులో గల గాంధీనగర్ శాఖ గ్రంథాల యంలో 20 ఆదివారం లైబ్రేరి యన్ ములంపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుటకు గత 126 వారాలుగా ప్రతి ఆదివారం గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు అక్బర్ బీర్బల్, బొమ్మలు చెప్పిన కమ్మని కథలు పుస్తకాలను చదవడం జరిగింది. కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్మిక సోదరులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : వలస పాకల కోర మండల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు ఆదివారం ఫ్యాక్టరీ ఎదురుగా శాంతి యుతంగా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్ అధ్యక్షతన అట్టహా సంగా జరిగాయి. 18 విభాగాల్లో పనిచేసే 600 మంది కార్మి కులు కలిసికట్టుగా రెండవసారి పాతాళ శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయ వాది వలసపాకల మాజీ ఉప సర్పంచ్ జనసేన సీనియర్ నాయకులు సలాది శ్రీనివాస్ బాబు మర్యాదపూర్వకంగా పాతాళ శ్రీనివాసును కలిసి పూల మాలవేసి సాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాది సలాది మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్ రాత్రనకా పగలనకా కార్మికుల కోసం ఏ కష్టం వచ్చినా శ్రమించి వారికి ఎన్నో సేవలు అందించారని ఇలాంటి వ్యక్తిని నేను చూడలేదని గతంలో కార్మికులు రాత్రిపూట ఫ్యాక్టరీ నుండి బయటికి వెళ్ళేటప్పుడు వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నా దృష్టికి రావడంతో విద్యుత్ షాక్‌తో మాట్లాడి వీధిలైట్లు కూడా వేయించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే లీగల్ అడ్వైజర్‌గా రెండవసారి సలాది శ్రీనివాస బాబును ఉండాలని కార్మికుల తరపున కోరగా సలది సానుకూలంగా స్పందించారు. నూతనంగా ఎన్నికైన కార్య వర్గం వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజు, జనరల్ సెక్రెటరీ వల్లు దుర్గాప్రసాద్, సెక్రటరీ సిహెచ్ వి రమణ, ట్రెజరర్ కే లక్ష్మణరావు, ప్రాపకాండ సెక్రటరీగా పి రాజులను కార్మికులు పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు ఏసుబాబు, భద్రరావు పాల్గొన్నారు.

## గ్రామంలో అమ్మవారికి చీర, సారె జాతర



విశాలాంధ్ర - కరప : కరప మండలం, కొంగోడు గ్రామంలో చీర, సారె చేత బట్టి ధనమహాలక్ష్మి అమ్మవారు జాత రను గ్రామంలోని ముత్తయిదు లుతో డోలు, సన్నాయి, డప్పులతోఘనంగా నిర్వహించుట జరిగిందని గ్రామ రెవెన్యూ అధికారి మేడిశెట్టి సత్య కిషోర్ పేర్కొన్నారు. మా ఇంటి ఆడపడుచు ధన మహాలక్ష్మిగా కొలిచే అమ్మవారు, కోర్కెలు తీర్చే అమ్మవారికి ప్రసిద్ధి చెందారని ఆయన తెలిపారు. పళ్ళు, పలహారాలతో, కుంకుమ పూజలతో అమ్మవారిని కొలవడం గ్రామంలో ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ నక్కల స్వామి, గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే దేవ

విశాలాంధ్ర - రాజోలు : మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. ఆదివారం సోంపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫిషర్ మెన్&బోట్స్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద ఆంధ్ర ప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్యా భివృద్ధి, సామర్థ్యం పెంపు కొరకు ఏర్పాటు చేసిన అవగాహన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన(పి. ఎమ్‌ఎమ్ ఎస్‌వై)లో భాగంగా ప్రాథమిక మత్స్యసహకార సంఘాలను (పిఎఫ్‌సిఎస్)) ఫిష్ ఫార్మర్స్ ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్‌ఎఫ్‌పిఓ)గా మార్చి వాటిని బలో పేతం చేసే లక్ష్యంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సోంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫిషర్ మెన్ & బోట్స్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా లబ్ధిపొందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి సంఘంగా నిలిచిందని ఎమ్మెల్యే దేవ అన్నారు. ఈ ప్రాథమిక సహకార సంఘాన్ని మోడల్‌గా తీసుకుని ఫిష్‌ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్‌గా మార్చడమైనన్నారు. ఈ సంఘానికి ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా రూ.5లక్షలు నిర్వహణ వ్యయం కొరకు మంజూ రైందని, ఈ మంజూరైన సొమ్ములో మొదటి విడతగా రూ.65,855లు ప్రస్తుతం వీరి సంఘం యొక్క ఖాతా కు జమ చేయబడిందన్నారు. రాజోలు నియో జకవర్గ పరిధిలో మొత్తం 36 మత్స్య సహకార సంఘా లకు గాను సుమారు 20 వేల మంది మత్స్య కారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి సర్పంచ్ కట్టా శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచ్ పొన్నమండ శ్రీనివాస్‌రావు, ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకరపు ఆది నారాయణ, ఎఫ్‌హెచ్ కమిటీ సభ్యులు తిరుమల ఆచార్యులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాజోలు వైస్ ఎంపీపీలు పొలమూరి శ్యాం బాబు, ఇంటిపల్లి ఆనంద రాజు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్ గోపాల కృష్ణ, ఆఫ్షోర్ సెంట్రల్ టీం సభ్యులు కె గంగాధర్, పివిఎస్ కోటేశ్వరరావు, మత్స్యకార సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు పరిశీలన

విశాలాంధ్ర-చాగల్లు : విజ్జే శ్వరం బ్యారేజ్ నుండి అప్పా రావు కెనాల్ ద్వారా వచ్చిన నీరు, అధిక వర్షాలకు చాగల్లు లోని రాళ్ల మడుగు నుండి వచ్చే వర్షం నీరుకలిసి ఎక్కువ నీరు విడుదల అయిన కారణ ంగా దారవరం గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలు పరిశీలించారు. కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, శాసనసభ్యుల వారికి రైతులు వారి పంట పొలాలకు నష్టం కలగకుండా, నీటి ఉధృతి తగ్గించడానికి విజ్జేశ్వరం బ్యారేజ్ నుండి నీటి విడుదల తగ్గించేలా చర్యలు తీసుకోవాలని విన్నవిం చారు. పంట పొలాలను పరిశీలించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎఈ, ఈఈలతో ఫోన్‌లో మాట్లాడి బ్యారేజ్ నుండి నీటి విడుదల శాతం తగ్గించి రైతులను ఆదుకోవాలని తెలిపారు.ఏఎంసి చైర్మన్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తోటకూర గంగాధర్ సమాజ సేవకు "యంగ్ మైండ్స్" అవార్డు

విశాలాంధ్ర-గండేపల్లి : సామర్ల కోట మండలం పెద బ్రహ్మదేవం శ్రీ శారదా రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు "జాతీయ పర్యా వరణ మిత్ర" అవార్డు గ్రహీత తోట కూర గంగాధర్ "యంగ్ మైండ్స్-రేపటి కోసం" స్వచ్ఛంద సంస్థ నుంచి ఆదివారం సేవా పురస్కారం అందుకున్నారు. యంగ్ మైండ్స్-రేపటి కోసం ప్రథమ వార్షికో త్సవ వేడుకలలో భాగంగా కాకినాడ యంగ్ మెన్ హ్యాపీ క్లబ్ దంటు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరా రాజ శేఖర్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ చిన్న, వెన్నపు చక్రధరరావు, టిడిపి నాయకులు యేసుదాసు తదితరులు పాల్గొన్నారు. (30 సార్లుకు పైగా) రక్తదానం చేయడం, గత రెండు దశాబ్దాల నుంచి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి, గ్రామంలో వైద్యశిబిరాలు, విద్యాభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించుటకు గాను ఈ అవార్డును అందుకున్నట్లు గంగాధర్ తెలిపారు.

## విద్యారంగంలో ఉత్తమ సేవలకు అవార్డులు

విశాలాంధ్ర-కడియం: విద్యా రంగంలో ఉత్తమ సేవలంది ంచిన కడియం మండలానికి చెందిన పలువురికి ఆదివారం కాకినాడ దంతు సూర్యారావు కళా కేంద్రంలో, యంగ్ మైండ్స్ స్వచంద సంస్థ అవార్డులను అందిం చింది. మండల విద్యాశాఖాధికారిగా విశేష సేవలు అందించిన వి లజపతిరాయ్, వేమగిరి తోట నెంబర్ వన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్య యులుగా పనిచేసిన కె జయ రాజు, సహోపాధ్యాయులుగా పని చేసిన నాగమణిలు ఈ అవార్డులు అందుకున్నారు. ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజ శేఖరం, శ్రీనివాసుల నాయుడులు వీరికి అవార్డులు అందజేశారు. యంగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు వాకడ వెంకట రమణ, జిల్లా డిప్యూటీ విద్యాశాఖాధికారి మురళి సత్యనారాయణ, సర్వశిక్షా రిటైర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చక్రధర్, రిటైర్డ్ ఎన్‌సీసీ ఆఫీసర్ కెవివి సత్యనారాయణ తదితర అధికా రులు, టీడీపీ, జనసేన నాయకులు, మాజీ సైనిక ప్రముఖులు పాల్గొన్నారు.

## హామీలను నేరవేర్చలేని స్థితిలో నేటి ప్రభుత్వం

విశాలాంధ్ర-గోపాలపురం : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని మాజీ హోంమంత్రి తానేటి వనిత దుయ్యబట్టారు. శనివారం సాయంత్రం స్థానిక గోపాలపురంలోని వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు వెలగా శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు కూటమి ప్రభుత్వం యొక్క చేతగాని చర్యలను ఎండగట్టారు. అనంతరం మాజీ హోంమంత్రి తానేటి వనిత మాట్లా డుతూ అమలుకు సాధ్యం కానీ శశిక వాగ్దానాలు ఇచ్చి అధికారాన్ని చేజిక్కిం చుకున్న కూటమి ప్రభుత్వం ఎందుచేత ఏడాది కాలమైనప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో ముందంజ వేయలేకపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంల రెండేళ్లపాటు కోవిడ్ సమస్యను వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఎదుర్కొన్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి కులం, మతం వర్గం పార్టీ అనే బేధం లేకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందరికీ అందించారని వివరిం చారు. అమ్మ ఒడి పథకం విషయాల్లో గతేడాది పిల్లలను వారి తల్లిదండ్రు లను మోసం చేసిందని ఆమె విమర్శించారు. ఈ ఏడాది తల్లికి వందనం పేరుతో అందరికీ న్యాయం చేయలేని పరిస్థితిలో ఆ సొమ్ము తల్లుల ఎకౌంట్లోకి చేరలేకపోయిందని దుయ్యబట్టారు. తల్లికి వందనం సొమ్ములు తల్లుల ఎకౌంట్లో పడక బ్యాంకుల చుట్టూ సచివాలయంలో చుట్టూ తిరుగుతున్నారని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపీపీ ఉండపల్లి సత్యనారాయణ, కూసం రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత, ముచ్చర్ల రవి, పోతిరెడ్డి నాగరాజు, ముల్లంగి శ్రీనివాసరెడ్డి వల్లభనేని సత్యనారాయణ, సాలివేణు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ ద్వారా లెక్చరర్ పోస్టుల భర్తీ

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : ఏపీపీఎస్సీ ద్వారా లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన రాత పరీ క్షను సజావుగా నిర్వహిం చామని, మొత్తం రెండు షిఫ్ట్‌ల్లో 759 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించగా, 414 మంది హాజరై, 345 మంది గైర్హాజరయ్యారని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం, లూథర్ గిరిలోని I-DZ (I-ON DIGITAL ZONE) పరీక్షా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ స్వయంగా సందర్శించి పరీక్షా ప్రక్రియను పరిశీలించారు. ఉదయం 9:00 నుంచి 12:00 గంటల వరకు జరిగిన మొదటి షిఫ్ట్‌కు 519 మంది అభ్య ర్థులు నమోదు కాగా, 337 మంది హాజరై, 183 మంది గైర్హాజర య్యారు. మధ్యాహ్నం 2:00 నుంచి 5:00 గంటల వరకు జరిగిన రెండో షిఫ్ట్‌కు 240 మంది అభ్యర్థుల్లో 77 మంది హాజరై, 164 మంది గైర్హాజరయ్యా రన్నారు. ఈ పరిశీలనలో ఏపీపీఎస్సీ అధికారి ఎం. జగదీష్, సహాయ చీఫ్ సూపర్వైజర్ ఎస్.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంక్షేమానికి సహకార సంఘాలు పాటు పడాలి : ఎమ్మెల్యే దాట్ల

విశాలాంధ్ర - కాట్రేనికోన : రైతులు సంక్షేమానికి సహకార సంఘాల పాలకవర్గాలు కృషి చేయాలని ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కోరారు. ఆదివారం కుండలేశ్వరంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులుగా గంగుమళ్ళ రవికుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. సొసైటీ అభివృద్ధికి పాటుపడతానని అధ్యక్షులు రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, మండల సాగునీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీను, సర్పంచ్ గోకర కొండ గౌరీ సుబ్బలక్ష్మి, నాయకులు త్ వటపల్లి నాగేంద్ర, కర్రి వీరవెంకటసత్యనారాయణ, బీర అంబేద్కర్, ఆజమ్మ, గంగు మల్ల వీరభద్రరావు, ఓగూరి భాగ్యశ్రీ, నూకల దుర్గ, నూకల మూర్తి, పి వెంకట అప్పలరాజు, గొవ్వాల సత్తిబాబు, గోదాసి పుండరీక్ష, గిడ్డి రత్నశ్రీ, అత్తిలి బాబురావు, అక్కల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చండి మహాప్రభో..

ప్రజలు ఇబ్బంది పడుతున్న కానరాని అధికారులు

విశాలాంధ్ర-చాగల్లు: గత ప్రభుత్వం రోడ్లను అసలు పట్టించుకోలేదని చెప్పిన కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మరమ్మతులు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అన్నట్లు అధికారంలోకి రాగానే రోడ్ల మరమ్మత్తులు గుంతలు పూడ్చడం చేశారు. స్థానిక చాగల్లు మండలంలోని చాలా చోట్ల గుంతలు పూడ్చిన కొంత కాలానికే వాటి డొల్లతనం బయట పడింది. వర్షాలకు చాలా చోట్ల రోడ్లు మళ్లీ గుంతలమయం అయ్యింది. స్థానిక చాగల్లు నుండి నిడదవోలు వెళ్ళే మెయిన్ బజార్ వద్ద ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు నిత్యం క్వారీ లారీలతో, ద్విచక్ర వాహనాలతో తిరిగే దారి చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉంది. వర్షం పడిందా అక్కడ చిన్న కాలవలా తయారవుతుంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియాలో చాలామంది బైక్ మీద నుండి జారిపడి ప్రాణాల మీదకు తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. బాధితులు అధికారులకు తెలియ జేసినా ఎలాంటి స్పందన లేదని వాపోయారు. ఇలా ంటి పరిస్థితుల్లో స్థానిక ప్రజలు ఆయా ప్రదేశాలలో తిరగాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా సకాలంలో అధికారులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఉల్లింద్రమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి అచ్చిపాలెం బుచ్చిపాలెం రోడ్ లో గల ఉల్లింద్రమ్మ అమ్మవారి ఆలయ వద్ద ఆదివారం ఆలయ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి హనుమంత రావు మాట్లాడుతూ 2014లో ఆలయం ప్రారంభించడం జరిగిందని అప్పటినుంచి ప్రతి ఏడాది వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళా భక్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థలో జాబ్ మేళా

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మినర్వా విద్యా సంస్థల్లో దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. డిగ్రీ కాలేజ్ ఆవరణలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మినర్వా పూర్వ విద్యార్థులు, అలాగే వివిధ విద్యాసంస్థల విద్యార్థులతో కలిపి సుమారు 55 మంది ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఇందులో 20 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు దివిస్ లేబరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. ఈ జాబ్ మేళా నిర్వహణ కార్యక్రమంలో మినర్వా విద్యాసంస్థల చైర్మన్ ముత్యాల మురళీ కృష్ణ, దివిస్ లేబరేటరీ లిమిటెడ్ అధికారులు, మినర్వా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ జీ హరిబాబు, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ జోషి, లక్ష్మణ్ కుమార్ లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర – కొవ్వూరు : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె ఐదవ రోజు ఆదివారం కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్య క్షులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ కార్మికులకు గ్రాడ్ డ్యూటీ,పెన్షన్ వార సులకు ఉద్యోగాలు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని గతంలోజీవో 279 ఒప్పంద కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన వారందరిని గత ప్రభు త్వం నేరుగా ఆప్కాస్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించిందని ప్రస్తుత ప్రభుత్వం తిరిగి ప్రభుత్వానికి సంబంధంలేని కార్మికులుగా ఒప్పం దానికి పెట్టుకున్నట్లుగా కాంట్రాక్టు వ్యవస్థకు నెట్టడం అత్యంత దుర్మార్గం న్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడితే విజయం తప్పక సాధించి తీరుతారని అంతిమ విజయం కార్మికుల దేనన్నారు. సోమవారం నాటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు భూపతి రవీంద్ర కార్యదర్శి పూజారి వాసు కోశాధికారి కళ్యాణ్ రాజేష్ నాయకత్వం వహించారు. కార్మికులు పాల్గొన్నారు

## శ్రీ వేదుళ్లమ్మ తల్లికి సారే సమర్పణ

విశాలాంధ్ర - సీతానగరం: అంగరంగ వైభవంగా శ్రీ వేదుళ్లమ్మ తల్లికి సారె సమర్పణ. మండలంలో చిన కొండేపూడి గ్రామ దేవత అయినా అంగరంగ వైభవంగా శ్రీ వేదుళ్లమ్మ తల్లికి ఆదివారం ఆషాఢమాసం సందర్భంగా గ్రామ ప్రజలు సారె సమర్పించారు. అలాగే అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిమగల దేవత శ్రీ వేదుళ్లమ్మ అమ్మవారు అని అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షాకాలంలో కూడా ప్రజలను వెంటాడుతున్న కరెంటు కష్టాలు

విశాలాంధ్ర – గోపాలపురం : ఎండా కాలాన్ని తలపిస్తున్న వర్షాకాలంలో కూడా ప్రజలను కరెంటు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సహజంగా కరెంటు కోతలు అధికారకంగా కొంత సమయం, అనధికార కోతలు ఎక్కువ సమయంగా ఉండటం వేసవిలో సహజమే, అయితే దానికి విరుద్ధంగా వర్షాకాలంలో కూడా కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి సంఘటన మండల పరిధిలో పలు గ్రామాల్లో చోటు చేసుకుంటుంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో గల 32 గ్రామా లకు సగ్గొండలోని 132 కెవి నుండి విద్యుత్ గోపాలపురం 33/11 కెవికి సప్లై వచ్చి అక్కడనుండి జగన్నాథపురం లోని 33/11 కెవికి సప్లై నిరంతరయంగా జరగాలి. అయితే గోపాలపురంలోని 33/11 ద్వారా సరఫరా అయ్యే సబ్ స్టేషన్ పై 11 కెవి ఫీడర్లు 7 కలవు. అనగా గోపాలపురం టౌన్, గొల్లగూడెం, వాదాలకుంట, బీమోలు, గుడ్డిగూడెం, గోపాలపురం రూరల్, సత్యసాయి బాబా ఇండస్ట్రియల్ ఫీడర్లకు నిత్యం కరెంటు సప్లై అవుతూ ఉండాలి. కరెంటు సరఫరా లో ఎదురవుతున్న అంతరాయాల వల్ల ఈ ఏడు ఫీడర్లలో ఏ ఒక్క ఫీడర్ ట్రిప్ అయినా గోపాలపురం హెడ్ క్వార్టర్ లోని ఫీడర్లో గల ప్రాంతానికి సప్లై నిలిచిపోతోంది. అదే సంద ర్భంలో గోపాలపురంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో గత ంలో కంటే ఇప్పుడు మెరుగైన వైద్యం అందే క్రమంలో భాగంగా దాతల సహకారంతో ఏసీలు నెలకొల్పడంతో టౌన్ ఫీడర్ ట్రిప్ అయినా ప్రతి సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రికి కరెంటు పోతుంది. దీనివల్ల రోగులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎలక్ట్రికల్ శాఖ యంత్రాంగం ప్రభుత్వాధికారులు బాధ్యతాయుతమైన చర్యలు చేపడితే గ్రామీణపల్లి ప్రాంతాల్లోని ప్రజలకు గోపాలపురం టౌన్‌కు కరెంటు అందించగలుగుతారనీ ప్రజలు కోరుతున్నారు. ఇది ఎలా ఉండగా ఇటీవల బీమోలు కు మరొక టౌన్ ఫీడర్ దీనికి జత చేయడం వల్ల రానున్న కాలంలో మరిన్ని కరెంటు కష్టాలు ప్రజలు ఎదుర్కొనక తప్పదని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రతిరోజు ఎలక్ట్రికల్ సిబ్బంది రిపేర్ చేస్తున్న వైనాన్ని పలువురు చూసి ఆ శాఖను విమర్శిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా డా నల్లమిల్లి సుగుణ ఎంపిక

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ పట్టణం నందుగల ఆదిత్య మహిళల కళాశాల సెమినార్ హాలు నందు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గ అధ్యక్షు రాలుగా డాక్టర్ నల్లమిల్లి సుగుణ (తూర్పుగోదావరి), ప్రధాన కార్యదర్శిగా గుణ్ణం కృష్ణమోహన్ (పశ్చిమ గోదావరి), కోశాధికారిగా ఆకుల చంద్ర కళావతి (కడప), ఉపాధ్యక్షురాలుగా కె సూర్యలక్ష్మి దేవి (గుం టూరు), సహాయ కార్యదర్శిగా జి నవీన్(ప్రకాశం), కార్యవర్గ సభ్యులుగా నంద్యాల రాధిక(కర్నూల్), డి అశోక్ బాబు (గుంటూరు)లు ఎన్నిక అయినారు. ఈ ఎన్నికలకు ఫెన్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా FAI వారి నుండి పరిశీలకులుగా అశోక్ దుదారె స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ SAAP వారి నుండి వి సతీష్ (సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్) డిఎస్‌ఏ కాకినాడ వారులు పరిశీలకులు(observer)గా విచ్చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు 2025 నుండి 2029 వరకు కొనసాగుతారని ఫెన్సింగ్ అసోసియేషన్ వీవటశీటీ నాగం సతీష్ బాబు తెలియచేశారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంపై మండల స్థాయిలో పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహామూర్తి అధ్యక్షతన ఆదివారం కాట్రేనికోన కళ్యాణ మండపంలో మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు పితాని బాలకృష్ణ, సీనియర్ నాయకులు యేడిదా చక్రపానిరావు, జిల్లా నాయకులు నాతి సత్యనారాయణ, జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్, స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల అధ్యక్షులు గంటి సుధాకర్, నాయకులు నడింపల్లి సూర్యానారాయణ రాజు, ఎంపిపి కోలాటి సత్యవతి సత్యం, జిల్లా నాయకురాలు కాశి ముని కుమారి, ముమ్మిడివరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మాతా మురళి,

నియోజకవర్గ యువజన అధ్యక్షులు నడింపల్లి సందీప్ వర్మ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండన

విశాలాంధ్ర-అమలాపురం : చంద్రబాబు కక్ష సాధింపుల్లో భాగమే వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడ మని ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని అమలా పురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అన్నారు. ఆదివారం రమణారావు పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ మిథున్ రెడ్డి అరెస్టు అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదని అరాచక పాలన కొనసాగిస్తూ అధికారం ఉంది కదా అని లేని లిక్కర్ కేసును సృష్టించి వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏదో ఒక విధంగా వైఎస్ జగన్ చుట్టూ ఉన్న వారిపై తప్పుడు కేసులు బనాయించి వేధించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం అనేది పట్టి అభూత కల్పనేనని పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను బలహీన పరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు కుట్రలకు తెరతీసారని రమణారావు మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో వైసీపీలోని కీలక నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదని అరాచక పాలన సాగిస్తున్నారని అధికారం ఉంది కదా అని లేని లిక్కర్ కేసును సృష్టించి వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదని రమణారావు అన్నారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని అధికారం శాశ్వతం కాదని ఈ విషయాన్ని కూటమి పెద్దలు గ్రహించాలని రమణారావు హితవు పలికారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగడతామని పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడతామని రమణారావు తెలిపారు.

## రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసి ఆర్థికంగా మరింత బలపడాలి

విశాలాంధ్ర-దేవర పల్లి: నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసి ఎన్ఎల్ఎస్ పొగాకు ఇమేజ్ కాపాడుకో వాల్సిన బాధ్యత రైతుల దేనని ఐటిసి ఉపాధ్యక్షుడు హెచ్ జిరవిష్ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని శనివారం ఆ నీళ్ళుయన సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన రైతుల విశ్రాంతి కుటీరంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే తాను ఐటీసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసి ఆర్థికంగా మరింత బలప డాలన్నారు. ముఖ్యంగా ప్లాంటేషన్ విషయంలో రైతులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలన్నారు. ఎన్ఎల్ఎస్ ఏరియాలో ప్రారంభంలో 10 మిలియన్ కిలోలు ఉత్పత్తి అయ్యేదని ప్రస్తుతం 80 మిలియన్ కిలోలు ఉత్పత్తి అవుతు ందా అని అన్నారు. ఐటీసీ శాస్త్రవేత్త టీడీ ప్రసాదరావు 1960 ప్రాంతంలో చేసిన ప్రయోగం ఫలితంగా16 బార్ 103 వంగడం రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పొగాకు వేలం ప్రక్రియను ఆయన పరిశీలించారు రైతులతో ఐటిసి ఉపాధ్యక్షుడు హెచ్ జి రవీష్ ముచ్చటించారు. ఈ సమావేశంలో ఎన్ఎల్ఎస్ రైతు సంఘం నాయకులు కరుటూరి శ్రీనివాస్, కాట్రు సత్యనారాయణ, యాగంటి సాయిబాబు, ఈలపోలు చిన్ని, దేవరపల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, దుద్దుపూడి హరిబాబు, ఐటిసిలీఫ్ మేనేజర్ కోటీశ్ ఐటీసీ బయర్లు సిబ్బంది వేలం ప్రక్రియలో దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి పి హేమ స్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాస సారె సమర్పణ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బందపురం రోడ్డులో గల కొలువై యున్న శ్రీ బంగారు పాపమ్మ అమ్మవారికి ఆదివారం ఆషాడ మాస సందర్భంగా భక్తులు సారే చీర పండ్లు పసుపు కుంకుమ గాజులు బంగారు పాపమ్మ అమ్మవారికి సమర్పించారు. ఆలయ వద్ద పాల పొంగలను నిర్వహించాలని ఈ సందర్భంగా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పానకాలను అందజేశారు ఈ సందర్భంగా పెదవేగి సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి చీరసారే పండ్లు స్వీట్లు మహిళా భక్తులు సమర్పించా రనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీలో వర్గపోరు..!

### నలిగిపోతున్న కార్యకర్తలు

విశాలాంధ్ర-రాజమండ్రి రూరల్: తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమండ్రి వైసీపీలో రోజురోజుకు వర్గపోరు అధిక మవుతుంది. ఒకరిపై మరోకరు పై చెయ్యి సాధించేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఎన్ని కల ముందు ప్రారంభమైన వర్గపోరు అధికారం కోల్పోయిన తరువాత తారా స్థాయికి చేరుకుంది. ఎవరికి వారే అన్నట్లుగా ప్రత్యేక్షంగా, పరోక్ష ంగా విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. ఇది ఇద్దరు యువ నాయకుల మధ్య జరుగుతున్న వర్గపోరు 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నిల్లో ఈ ఇద్దరు నేతలు ఒకే పార్టీ నుండి ఓటమి పాలయ్యారు. అధికార ంలో ఉన్నపుడు కూడా ఒకరిపై మరోకరు ప్రత్యేక్షంగా విమర్శలు, చేసుకో వడంతో పాటు రాజమండ్రి సిటీలో తమ వర్గాలు పెంచుకునే రాజకీయ ప్రయత్నాలు చేసారు. 2004 ఉపఎన్నికల్లో తమ వర్గపోరును నిరూపిం చుకునేందుకు ఇతర పార్టీలతో కలిసి ఒకరిని మరోకరు ఓడించుకున్నారనే వద్దంతులు వస్తున్నాయి. దీనికి జిల్లాలో జరిగిన పార్టీ సమావేశాలు, మీడియా సమావేశాల్లో వారు చేసుకున్న పరోక్ష విమర్శలే నిదర్శనమని చాలా మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు బహిరంగంగానే చెప్తున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అనుచరుడైన జక్కంపూడి రామ్మోహనరావు మరణం అనంతరం రాజకీయాల్లో వచ్చిన జక్కంపూడి రాజా వైసీపీ ఏర్పాటుతో ఆపార్టీ అధినేత వైఎస్ జగన్ వెంట నడిచారు. 2019 ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపొందారు.అదే ఎన్నికల్లో మార్గాని భరత్ రామ్ రాజమండ్రి ఎంపీగా గెలుపొందారు. అయితే అప్పటి ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన జగన్న కాలనీల విషయంలో అప్పటి ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్యేల జక్కం పూడి రాజాల మధ్య విభేధాలు పుట్టుకు వచ్చాయనే వదంతులు వస్తు న్నాయి. స్థల సేకరణ విషయంలో వాటాలు తెగలేదని, ముంపుకు గురవు తున్న భూములను వాస్తవ ధరలకు కాకుండా పది రెట్లు అధికంగా కొన్నారనే ఆరోపణలు వచ్చాయి. భూరుగుపూడి ఆవ భూముల్లో జగన్ పాలనలో కొంత మందికి ఆవా పట్టాలు ఇచ్చారు. అయితే నేటికి ఆభూము లను నేటికి లబ్ధిదారులకు అప్పగించలేదు. దీనిపై కొంతమంది కోర్టు కేసులు వేయడంతో పాటు ఆందళనలు, నిరసనలు తెలిపారు. బహిరంగం గానే ప్రదర్శనలు చేసి, ప్రజాధనాన్ని వైసీపీ నాయకులు మింగేశారని విమర్శలు చేసారు. వైసీపీ హయాంలో దాఖలైన కేసులు ఇప్పటికీ పెండిం గ్‌లో ఉన్నాయి. దీనిపై ఇద్దర్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్ పిలిచి పంచా యితీ పెట్టారనే గుసగుసలు వినిపించాయి. ఇద్దరు కలిసి పని చెయ్యాలని లేని పక్షంలో సాధరణ ఎన్నికల్లో నష్టపోతారని హెచ్చరించినట్లు కార్యకర్తలే బహిరంగంగా మాట్లాడుకునేవారు. బూరుగుపూడి ఆవా భూముల వ్యవహా రమే కాదు ఇసుక రేంపుల వాటాల్లో కూడా ఇద్దరి మధ్య సయోధ్య కుదర లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పార్లమెంటు పరిధిలోని ఇసుక రేంపుల్లో తనకు వాటా కావాలని అప్పటి ఎంపీ భరత్, ఇచ్చేదిలేదని రాజాల మధ్య ప్రధానంగా వివాదం ప్రారంభమైందని వైసీపీ కార్యకర్తలే చెప్తుంటారు. దాంతో ఇద్దరి మధ్య వివాదం తారా స్థాయికి చేరి చివరకు ఒకర్ని మరోకరు ఓడించుకునే స్థాయికి చేరిందని రాజకీయ సీనియర్లు చెప్తున్నారు. మొదటి నుండి రాజమండ్రి కేంద్రంగా రాజకీ యాలు చేసిన మాజీ మంత్రి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రామ్మోహనరావు మరణంతో ఆయన వారసుడు జక్కంపూడి రాజా రాజమండ్రి సిటీని వదలి రాజానగరం నియోజక వర్గానికి మారాల్సి వచ్చింది..అయితే రామ్మోహనరావు సతీమణి విజయలక్ష్మీ, ఆయన కుమారుడు రాజాలు రాజమండ్రి సిటీ నియోజక వర్గంపై పట్టు నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు చేసారు. అయితే భరత్ ఎంపిగా ఉన్నప్పటికీ రాజమండ్రి పైనే ఎక్కు దృష్టి పెట్టారు. దీంతో రాజా, భరత్‌ల మధ్య విబే ధాలు తారాస్థాయి చేరాయనే వ్యాఖ్యలు ఉన్నాయి. మరో వైపు 2019లో ఎంపిగా నెగ్గిన మార్గాని భరత్ 2004 లో రాజమండ్రి సిటీ ఎంఎల్ఏ పోటీ చేసారు. దీంతో వివాదం అంతర్గతంగా మరింత ముదిరింది. వీరిద్దరు అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకే విధంగా ఆధిపత్య పోరు కొనసాగుతుండటంతో తాము ఎవరి వద్దకు వెళ్ళాలి అనే సంధిగ్ధంలో ఉన్నామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాజమహేంద్రవరంలో హాలో సలోన్ & అకాడమీ...

- గ్రాండ్ న్యూసెలూన్‌ను ప్రారంభించిన హాలో సలోన్& అకాడమీ
- ముఖ్యఅతిథిగా హాజరైన కమిటీ కుర్రోళ్లు ఫేం నటి తేజస్వి రావు...

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : అందం, సౌందర్యం, వస్త్ర ధారణలో అత్యంత ప్రజాదరణను సొంతం చేసుకున్న హాలో సలోన్ అకాడమీ నేడు రాజమండ్రిలో తన కొత్త సెలూన్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిటీ కుర్రోళ్లు చిత్రంలో తన నటనతో ప్రశంసలు పొందిన ప్రముఖ నటి తేజస్వి రావు హాజరయ్యారు. ఈ వేడుకలో హాలో సలోన్ అకాడమీ వ్యవస్థాపకురాలు ఈతకోట శ్రావణి పాల్గొన్నారు. హాలో యునిసెక్స్ సలోన్ అండ్ అకాడమీ..., ప్రీమియం బ్యూటీ సేవలను అందించడానికి రూపొందించబడిన సరికొత్త సెలూన్. ఇది స్త్రీ పురుషులు ఇద్దరికీ నిపుణ లతో జుట్టు, చర్మం, వస్త్రధారణలో సౌందర్య సేవలను అందిస్తుంది. అంతేకాకుండా బ్యూటీ వెల్నెస్‌లో ప్రొఫెషనల్ శిక్షణా కోర్సులను సైతం అందిస్తుంది. ఘనంగా నిర్వహించిన ప్రారంభోత్స వంలో సౌందర్య ప్రియులు, క్లయింట్లతో పాతంస్థానిక ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నటి తేజస్వి రావు మాట్లాడుతూ, "హాలో సలోన్ అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రావణి నాకు ప్రియమైన స్నేహితురాలు. తాను అందిస్తున్న ఈ అధునాతన సేవల్లో నిపుణురాలు. హాలో బ్యూటీ టీం... ఈ రంగంలో ప్రసిద్ధి చెందాలని, క్లయింట్లు ఈ సేవలను వినియోగి ంచుకోవాలని" తెలిపారు. హాలో సలోన్ & అకాడమీ వ్యవస్థాపకు రాలు శ్రీమతి ఈతకోట శ్రావణి 5 సంవత్సరాలు ఫ్రీలాన్స్ మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేసి, బీ యు మేకప్ ఆర్టిస్ట్రీ అనే బ్రాండ్‌ను నిర్మించి, ప‌స్తుతం 2025లో హాలో యుని సెక్స్ సలోన్ & అకాడమీగా అప్‌గ్రేడ్ చేసి ఈ రంగంలో రాణిస్తున్నారు. ఈ సందర్భంగా తన ప్రయాణం గురించి ఆమె మాట్లాడుతూ, "రాజమండ్రి అనేది అధునాతన జీవనశైలి, ఆధునిక ఆకాంక్షలతో సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసే నగరం. ఈ ఉత్సాహభరితమైన నగరానికి మా సిగ్నేచర్ స్టైల్, సేవలతో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అకాడమీ శిక్షణను తీసుకురావడం సంతోషంగా ఉంది. సోషల్ మీడియా నేడు చాలా శక్తివంతమైన వేదిక. అత్యంత స్నేహపూర్వకంగా, ప్రొఫెషనల్‌గా ఉన్న మా స్టైలిస్టులు చేస్తున్న అద్భుతమైన పనిని మీరు స్వయంగా వీక్షించవచ్చు, పరీక్షించ వచ్చు. మా ఈ అద్భుతమైన సౌందర్య ప్రయాణంలో మా క్లయి ంట్లు మాకు చాలా విలువైనవారు. హాలోలో ప్రతి క్లయింట్ ఈ తరానికి అనువైన అధిక-నాణ్యత సేవను పొందుతా రని, ఈ సేవలు వారికి సంతృప్తిని ఇస్తాయని హామీ ఇవ్వగలము. ఫ్యాషన్ ఔత్సాహికులం దరికీ, సౌందర్య ప్రియులకు నచ్చే ఏకైక సెలూన్‌గా మా వేదిక నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

## పాదాంబిక అమ్మ వారికి బోనాలు పండుగ

విశాలాంధ్ర-గొల్లప్రోలు : గొల్లప్రోలు గ్రామదేవత పాదాంబిక అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం బహుళదశమి సంద ర్భంగా వేలాది మహిళలు అమ్మవారికి సమర్పించే బోనాలు ఎత్తుకుని గ్రామోత్సవం నిర్వహించి తిరిగి అమ్మవారికి సమర్పించారు. గ్రామోత్స వంలో కోలాటాలు, భజనలు, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలు సమర్పించడం వల్ల మంచి జరుగుతుందని భక్తుల నమ్మకంగా భావిస్తారని, ప్రతి యేటా ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మొగలి అయ్యారావు తెలిపారు.

# ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర - కాకినాడ :** సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే రాష్ట్రంలో ఈవెంట్ మేనేజ్మెంట్ సరికొత్త కార్య కార్యరూపంలోకి వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కాకినాడ విద్యుత్ నగర్‌లోని ఏ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో, ఈమా లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, సత్కరించడా నికి ఉద్దేశించిన ఈమా లైమ్ లైట్ అవార్డు లను అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సంద ర్భంగా ఈవెంట్ పరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం, ప్రశంసించడం గొప్ప విషయమని కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రకృతి సౌందర్యంతో పాటు ఎక్కువ సంఖ్యలో హోటల్స్, రిసార్ట్స్, గదులు, ఈవెంట్ మేనేజ్మెంట్‌ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. పిపిపి విధానంలో చేపడు తున్న పర్యాటక అభివృద్ధిలో భాగంగా సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అసోసియేషన్లకు సూచించారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా మరింత మంది పర్యాటకులను ఆకర్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానంలో భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక ఈవెంట్ మేనేజ్ మెంట్ సమావేశం నిర్వహించి తద్వారా పలు ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామన్నారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్‌కి ప్రాముఖ్యత సంతరించుకుందని మంత్రి దుర్గేష్ వివరించారు. పీపీపీ విధానంలో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. టూరిజం ప్యాకేజీల ఏర్పాటు, పర్యాటకుల కోసం యాక్టివిటీస్ తీసుకొస్తున్నామన్నారు. రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ ల అవసరం ఉంటుందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యా టక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లను వినియోగించుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందన్న అంశంపై ఈవెంట్ మేనేజ్ మెంట్ లు దృష్టిపెట్టాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కాకినాడ,రాజమహేంద్రవరం, అమలాపురంల నుండి ఈవెంట్ మేనేజర్స్, ఈవెంట్ లలో పాల్గొనే కళాకారులకు సరైన అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈవెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ లను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకొని ఎలాంటి అవకాశాలు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వపరంగా దృష్టిసారిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లో అద్భుతమైన ప్రతిభకలిగిన వ్యక్తి, జనసేన క్రియాశీల కార్యకర్త చింతపల్లి బన్ని అని ఆయన్ను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. కార్యక్రమంలో సినిమా రంగానికి సంబంధించిన నటీనటులు, కళాకారులు, కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ నిర్వాహకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**విశాలాంధ్ర - కాకినాడ :** కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో రైల్వే మౌలిక సదుపాయాల ఆధునీకరణ, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న 1x25ఎంఏ పవర్ సప్లై వ్యవస్థ ప్రస్తుత అవసరాలకు సరిపోదని, దానిని 2x25ఎంఏ సిస్టమ్‌గా మార్చాల్సిన అవసరం ఉందని, ద్వారా విద్యుత్ ఇంజన్లు మరియు జీవిఖంకు నిరవధికంగా విద్యుత్ సరఫరా జరిగి, వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. అలానే, ఇప్పటి మౌలిక వసతులు హై-స్పీడ్ ట్రైన్లకు అనువుగా లేవని, ప్రస్తుతంగా 130 కిమీ వేగంతో నడుస్తున్న రైళ్లు మరియు భవిష్యత్తులో 160 కిమీ వేగంతో నడిపే ట్రైన్లను దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జులు, యార్డులు, ట్రాక్‌లు తదితర సదుపాయాలను తక్షణమే ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే నిర్మాణాలు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న, రైల్వే ఆర్ఓబి, రోడ్ అండర్ పాస్ బ్రిడ్జిలు మీదుగా పాదచారులు, ద్విచక్ర వాహనాలు, అత్యవసర సేవల వాహనాలకు తాత్కాలిక ప్రవేశాన్ని అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల భద్రత, సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని ఆధునీకరణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## ముద్రగడ పద్మనాభం తొందరగా కోలుకోవాలని అభిమానులు పూజలు

**విశాలాంధ్ర - ప్రత్తిపాడు :** మండలంలోని ఒమ్మంగి గ్రామంలో మాజీ మంత్రి వైసీపీ సభ్యులు ముద్రగడ పద్మనాభం తొందరగా కోలుకోవాలని గ్రామంలో సత్తెమ్మ తల్లికి అభిమానులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి పద్మనాభం తిరిగి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఇంటికి రావాలని అభిమా నులు పూజలు నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి ముద్రగడ పద్మ నాభం ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందించిన నాయకుడు ముద్రగడ పద్మనాభం అని పద్మనాభం చేసిన సేవలను అభిమానులు కొనియాడారు. ముద్రగడ పద్మనాభం అనారో గ్యంపై వస్తున్న వదంతులు నమ్మవద్దని ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని అమ్మవారి ఆశీస్సులతో ముద్రగడ పద్మనాభం తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని, కొప్పన గంగారావు, పోలవరపు భూష ణం, చుక్కా రమణ, దారా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల అమలును తక్షణం నిలిపివేయాలి

- ఆగస్టు 6న రాజమండ్రిలో జరిగే ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. లావణ్య పిలుపు

**విశాలాంధ్ర-పెరవలి :** ఇప్పటికే బిగించిన మీటర్లను తొలగించాలని, ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, విద్యుత్ చార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలని, అదనంగా వసూలు చేసిన రూ.2787 కోట్లు వినియోగదారులకు తిరిగి చెల్లించాలని, 2019-25 మధ్య వసూలైన రూ.1500 కోట్లు బిల్లుల్లో మినహాయించాలని అదానీతో కుదుర్చుకున్న ఒప్పం దాన్ని రద్దు చేయాలని, ప్రజావ్యతిరేక విద్యుత్ చట్ట సవరణలను వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య డిమాండ్ చేశారు.

**స్మార్ట్ మీటర్ల వ్యతిరేకతకు కారణాలు:** ఒక్కు మీటర్‌కి రూ.9వేలు నుంచి రూ.18వేల వరకు ఖర్చును వినియోగదారుల నుంచే వసూలు చేయడం, రిమోట్ కంట్రోల్ ద్వారా విద్యుత్ నియం త్రణ, ముందస్తు రీచార్జ్ విధానం ద్వారా ప్రజలపై అదనపు భారం పడే ప్రమాదం ఉందని నేతలు విమర్శించారు. ఈ విధానం వల్ల పారదర్శకత నష్టపోతుందని, ప్రజల నియంత్రణకు భంగం కలుగుతోందని తెలిపారు.

**కార్యాచరణ ప్రణాళిక:** జూలై 15-16 జిల్లా రౌండ్ టేబుల్ సమావేశాలు 17-22: మండల, పట్టణ స్థాయి సదస్సులు 23-29: ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ 30 - ఆగస్టు 4: కాలనీ సమావేశాలు, నిరసన కార్యక్రమాలు విద్యుత్ రంగ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

### సాంకేతిక పరిజ్ఞానంతో

## ఆటో కార్మికుల ఆదాయం మరింత పెరగాలి

**విశాలాంధ్ర-రాజమహేంద్రవరం సిటీ :** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని, ఇప్పుడా పరిజ్ఞా నంతో ఆటో కార్మికుల కోసం ఓ కొత్త యాప్ రూపుదిద్దుకోవడం ఆనందించతగిన విషయమని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో టీఎన్టీ యూసికి అనుబంధంగా ఏర్పాటు చేసిన ది.రాజ మహేంద్రవరం అర్బన్ ఆటో డ్రైవర్స్,అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఆనంద్ రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాలులో జరిగింది. ఆన్‌లైన్ ఆటో యూనియన్‌కు సంబంధించిన యాప్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు ఆవిష్కరిం చారు. కుడుపూడి సత్తి బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ టీడీపీ పార్టీ కార్మిక పక్షపాతి అని,పార్టీలకు, నియోజకవర్గాలకు అతీతంగా తాను కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ యాప్ సహాయం తో ఆటో డ్రైవర్లు ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాల న్నారు. ఈ యాప్ వల్ల భద్రత పెరుగుతుందని, ఆటో డ్రైవర్లు కూడా ఈ యాప్‌ని ఉపయోగించు కుని ఎదగాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షే మానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని కూటమి ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకు ంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రోజుకు 24 గంటలు కష్టపడి ఆటో నడిపే ఆటో కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆటో ఎక్కిన ప్రయాణికులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆటో డ్రైవర్లు చెప్పాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు.గత వైసీపీ పాలనలో రాత్రిపూట తిరిగే ఆటో డ్రైవర్లు ఎవరు ఎక్కడ దారికాచి దోపిడీ చేస్తారోనని అనుక్షణం భయంతో గడిపేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్‌లను ఎక్కడికక్కడ అరికట్టి ఇప్పుడు అందరూ నిర్భయంగా స్వేచ్ఛగా బయట తిరిగేలా చేయగలిగామన్నారు.ది రాజమహేంద్రవరం అర్బన్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు మాట్లా డుతూ కార్మికులు గత వైసీపీ పాలనకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలని కోరారు. అప్పుడు ఒక బిడ్డకు అమ్మ ఒడి నగదు జమ చేసేవారని కూటమి ప్రభుత్వం ఇంట్లో పిల్లల ందరికీ తల్లికి వందనం పథకంలో నగదు జమ చేసిందని గుర్తు చేశారు. సామాన్య కార్యకర్తకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పించారని,ఇది టీడీపీలోనే సాధ్యమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యాప్ రూపొందించిన కె.రామచంద్రను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుడు పూడి సత్తిబాబు, గన్ని కృష్ణ తదితరులు సత్కరిం చారు. సమావేశంలో టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాల రాయుడు, నల్లం శ్రీనివాస్, ఉప్పు లూరి జానకి రామయ్య, బుద్ధిగ రాధా, చాపల చిన రాజు, కమిటీ మెంబర్స్ సాయిఏలూరు, రిమ్మల పూడి బాలాజీ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.